ॐ సుందరకాండ పఠనం – శ్రీ త్యాగరాజస్వామి కృతి – 11.12.2020 ॐ

రాగం : కురంజి – రూపం : కుమారి తనికెళ్ళ అభిక్ష్య

01. పల్లవి : సీతా కళ్యాణ వైభోగమే ।
రామ కళ్యాణ వైభోగమే ॥ ॥ సీతా కళ్యాణ ॥

02. చరణం : పవనజ స్తుతి పాత్ర పావన చరిత్ర ।
రవి సోమ వరనేత్ర రమణీయ గాత్ర ॥ ॥ సీతా కళ్యాణ ॥

03. చరణం : సర్వలోకాధార సమరైక ధీర ।
గర్వమానస దూర కనకాగధీర ॥ ॥ సీతా కళ్యాణ ॥

06. చరణం : నిగమాగమ విహార నిరుపమ శరీర ।
నగధ రాఘువిదార నతలోకాధార ॥ ॥ సీతా కళ్యాణ ॥

04. చరణం : భక్తజన పరిపాల భరిత శరజాల ।
భుక్తి ముక్తిద లీల భూదేవ పాల ॥ ॥ సీతా కళ్యాణ ॥

05. చరణం : పామరాసుర భీమ పరిపూర్ణ కామ ।
శ్యామ జగదభిరామ సాకేత ధామ ॥ ॥ సీతా కళ్యాణ ॥

07. చరణం : పరమేశనుత గీత భవ జలధి పోత ।
తరణికుల సంజాత త్యాగరాజ నుత ॥ ॥ సీతా కళ్యాణ ॥

\- - -